కామెడీ కథ

''ఇదిగో సంతానం- నేనలా వెళ్ళొస్తా... రాత్రి అన్నంలోకి కాస్త చారు, మజ్జిగ తప్పితే ఏ రేం వద్దు. పొద్దుపోయి తింటానా అరిగి చావదు...'' నున్నటి గుండు మీద ధవళిని సవరించుకుంటూ అంది వరాలమ్మ.

# పుల్లారావు-పుల్లట్లు

''పొద్దుపోయి తినడమెందుకు? ఇప్పుడు తింటానంటే పెట్టనన్నానా... అయినా దండం పెట్టుకుని వచ్చేయక ఆ గుళ్ళో అంతసేపు ఏం చేస్తారూ?'' మూడో కూతురికి జడేస్తూ మూతి మూడు వంకర్లు తిప్పింది సంతానలక్ష్మి.

సంతాన లేమితో బాధపడుతూ పుణ్యక్షేత్రాలు తిరిగి, తీర్థస్నానాలు చేసి ఎవరో సన్యాసి చెప్పిన మీదట సంతానలక్ష్మిని ఆరాధించి, ఆ తల్లి అనుగ్రహంతో సంతానలక్ష్మిని కన్నారామె తల్లిదండ్రులు. ముగ్గురు ఆడపిల్లల్నీ, ముగ్గురు మగపిల్లల్ని కని సార్థక నామధేయురాలైంది సంతానలక్ష్మి. భర్త కుటుంబరావు భార్యా విధేయుడు. లెమ్మంటే లేస్తాడు. కూర్చోమంటే కూర్చుంటాడు. వరాలమ్మకి పరమ బాధాకరమైన విషయం అదే!

వస్తూనే కొడుకుని కొంగున కట్టేసుకున్న సంతానలక్ష్మి వైనం గురించి, ఆనాటి నుంచీ ఈనాటిదాకా తమ మధ్య సాగుతున్న అంతస్సమరం గురించీ ఇన్సిడెంట్ వైజ్‌గా అద్భుతంగా వర్ణించి చెప్తూంటుంది చుట్టపక్కాలందరికీ వరాలమ్మ. అందుకే ఆవిడ గుళ్ళోకెళ్ళినా, మరెక్కడికెళ్ళినా డౌటే సంతానలక్ష్మికి.

''ఓసి నీ అసాధ్యం కూలా... గుళ్ళోకెళ్ళే ముందు అన్నం తినమంటావుటే..'' తిరుచూర్ణం దిద్దుకుంటూ అంది వరాలమ్మ.

''బామ్మా..బామ్మా..నన్ను తీసుకెళ్ళవూ గుడికి..'' ఆఖరివాడు బుజ్జి వరాలమ్మ వెనకనుంచీ వచ్చి వీపుమీద పడి, భుజాల మీద చేతులేస్తూ గారాలుపోయాడు.

''చింపిర వెధవ... నా వీపి అంతా పాడు చేశావు కదరా..ఎక్కడెక్కడ ఆడొస్తున్నావో. కష్టపడి తెల్లగా ఉతుక్కున్నాను. మల్లెపువ్వులాంటి బట్టని మట్టి మట్టి చేసుంటావు. ఒసేవ్ అలివేలూ..చూడవే వెనక మట్టేమన్నా అయిందేమో..వీణ్ణిక్కడ్నించి తియ్యవే సంతానం!'' అంటూ మండిపడింది వరాలమ్మ.

''బామ్మా! వాడి వంటి మురికంతా నీకే అంటించాడు. నీ ధావళీ అంతా పాడైపోయింది'' ఇంతంటే అంత చేసి చెప్పి కిలకిలా నవ్వింది అలివేలు.

''లేకపోతే నన్ను తిడతావా... అంతే కావాలి.. భలే భలే'' అని చప్పట్లు కొడుతూ, గెంతుతూ నవ్వసాగాడు బుజ్జి. అలివేలు కూడా తోడైంది వాడికి.

''నవ్వుతార్రా..నవ్వుతారు..నన్ను చూస్తే మీకందరికీ ఎగతాళిగా ఉంది. ఉండండి... నాన్న వచ్చాక మీ సంగతి చెప్తా''

''చెప్పుకో..చెప్పుకో..నాన్నేమీ అనడుగా మమ్మల్ని..'' అన్నాడు బుజ్జి మళ్ళీ దగ్గరగా రాబోతూ.

''హా..హా..అదరగండం వెధవ..అంటుకోవాకు నన్ను...తాకావంటే తన్ని తగలేస్తా. ఒసే సంతానం! వీణ్ణి కాస్త అవతలికి తీసుకెళ్ళవే..'' దూరంగా జరుగుతూ అంది.

''పరవాలేదులేండి, ఒకసారి మీద పడ్డాడుగా..ఇంక మడీలేదు, మట్టీలేదు..అయినా పసివాడు..ఏదో ముచ్చటపడుతున్నాడుగా, తీసుకువెడితే ఏమయింది!'' ముసిముసిగా నవ్వుకుంటూ అంది సంతానలక్ష్మి.

''హా..హా..వీణ్ణి తీసుకెళ్ళాలా..చింపిరి వెధవ. స్నానం లేదు-చట్టుబండలూ లేదూ. ఎక్కడబడితే అక్కడ ఒకటికంటూ, రెంటికంటూ సిద్ధమౌతాడు. ఏం చోద్యం చెప్తావే సంతానం..'' అంటూ అక్కడే టేబిల్ మీదున్న చెక్క స్కేలొకటి తీసుకొచ్చి ''ఇదిగో బుజ్జీ! నీకిదే ఆఖరిసారి చెప్తున్నా. మట్టి గొట్టుకొచ్చిన వంటితో స్నానం లేకుండా నన్నెప్పుడన్నా తాకావంటే దీంతో బాదేస్తాను. అల్లరి వెధవ. గారాబం ఎక్కువై పాడైపోతున్నావు'' అని బెదిరించి, మళ్ళీ వెంటపడతాడేమోనన్న భయంతో ఆ స్కేలు అలాగే పట్టుకుని గుమ్మం దాటింది వరాలమ్మ.

వెంటపడి వెళ్ళాలనే అనుకున్నాడు బుజ్జి. బామ్మ చేతిలో స్కేలు చూడగానే 'నిజంగానే కొడుతుందేమో... మొన్నొకసారి తన ట్రంకు పెట్టె కదిలించిందని అలివేలుని అదే స్కేలుతో నాలుగు దెబ్బలు కొట్టింది' అని జ్ఞాపకం చేసుకుని ఆగిపోయాడు.

వరాలమ్మ ఆ వీధి మొగలోకి వచ్చేసరికి కనకసుందరి ఆవిడకోసం ఎదురు చూస్తూ నిలుచుంది. రోజూ అదే టైమ్‌కి వాళ్ళక్కడ కలుసుకుంటారు. ఇద్దరూ డెబ్బై ఏళ్ళ సమవయస్కులు. దృష్టిదోషం, శ్రవణ దోషం లాంటివేమీ లేవు. అక్కడో పన్ను, ఇక్కడో పన్ను ఊడినా మాట మాత్రం స్పష్టంగానే ఉంటుంది తొస్సులేకుండా.

వరాలమ్మకి కాస్త నడుం వంగింది కాని, నిటారుగా నడిచే కనక సుందరితో సమానంగా వేగంగానే నడుస్తుంది. వెళ్ళేటప్పుడు హుషారుగా, చకచకా వెళ్ళే ఆ మిత్రురాళ్ళని చూసి ''ఏ సినిమాకి బామ్మలూ!'' అంటూ వేళాకోళంగా కామెంట్స్ చేస్తూంటారు సైకిళ్ళమీద వెళ్ళే కొంటె కుర్రాళ్ళు కొందరు.

వరాలమ్మ గుంభనంగా నవ్వుకుంటుంది. కనకసుందరి కలర్ కాటన్ చీర చెంగును భుజాల చుట్టూ సరిచేసుకుంటూ ''బ్లాకులో టిక్కెట్లమ్మే వాళ్ళా మనవళ్ళా మీరు?'' అంటుంది.

''అమ్మో బామ్మా!'' అనుకుని అదృశ్యమైపోతారు ఆ అబ్బాయిలు.

తనకంటే పెద్ద చదువు చదివిన కనకసుందరి తెలివితేటల మీద అపారమైన నమ్మకం వరాలమ్మకి. అమ్మలక్కలందరితోనూ స్నేహంగా ఉన్నా కనక సుందరంటే ప్రత్యేకమైన అభిమానం! పచ్చని పసిమిచాయతో, అందమైన తలకట్టుతో, ఆరేడు శేవర్ల బంగారు కంఠాభరణాలతో, కట్టిన చీర కట్టకుండా కనిపించే కనక సుందరంటే కొందరికి ఈర్ష్య! 'మాట వినే మంచి కొడుకు, గౌరవంగా చూసుకునే కోడలు, అదుపాజ్ఞల్లో ఉన్న మనవళ్ళూ- అన్నీ అమరిన అదృష్టవంతురాలు కనక సుందరి. కనుకనే అదంటే అందరికీ మహా అసూయ'' అనుకుంటుంది వరాలమ్మ. అలనాటి ఆణిముత్యాల్లో ఓ కన్నాంబని, ఓ శాంతకుమారిని, ఓ హేమలతని, ఓ ఋష్యేంద్రమణిని కనక సుందరిలో కాంచి సంబరపడిపోతూంటుంది.

''ఏ బంగారు పూలతో పూజ చేసుకుందో పూర్వజన్మలో... ఇప్పుడింత పెట్టి పుట్టింది!'' అంటూ తననందరి ముందూ పొడుగుతూండే 'వరాలమ్మే తన నిజమైన నేస్తం' అని ఏనాడో తీర్మానించేసుకుంది కనకసుందరి.

''వరాలక్కా... నువ్వా కనకాన్ని రాసుకుని, పూసుకునీ తిరుగుతున్నావ్. అదెటువంటిదో తెలుసా..మొగుడికి విషం కలిపి పెట్టిందంటారు..'' అని అర్జంట్‌గా ఓ వార్త మోసుకొచ్చి వరాలమ్మ చెవిలో వేసింది చెంచమ్మ.

''వినాయక చవితి రోజున కథ చదువుకోకుండా చంద్రుణ్ణి చూసిందట అది. అందుకే ఈ

నీలాపనింద తగిలిందట. తాగి ...ాగివాడు గుండాగి ఛస్తే పాపం అదేం చేస్తుందే చెం... వా!'' అంది వరాలమ్మ. చెంచమ్మలాగా ఇంకొ... వరు కనకసుందరి గురించి అదే విధంగా చెపి... స్నేహం చెడగొడదామని చూశారు. కా... వరాలమ్మ ''అదొక నీలాపనింద'' అంటూ సేమ్ డైలాగ్ కొట్టి వాళ్ళ నోళ్ళు మూయించేది.

ఆరింటికల్లా దైవదర్శనం పూర్తిచేసుకుని, ప్రవచన మండపంలో ఎవరో పెద్దాయన చెప్తున్న ధార్మికోపన్యాసం ఓ పది నిముషాలు వి..., ఆయనకో నమస్కారం పెట్టి ...ణుగోపాలస్వామి ఆలయం నుండి బయటికి వచ్చారు వరాలమ్మ, క...కసుందరి. ఓ చిన్న ప్లాస్టిక్ బుట్టలో ... పూలు, పళ్ళూ పెట్టుకుని వస్తూ ఎదు...ంది పుల్లారావు భార్య పుల్లమ్మ. ఆమె అసలు ... పేరేంటో ఎవరికీ తెలీదు. పుల్లట్లు పోసే పు... రావు భార్య కాబట్టి పుల్లమ్మంటారు.

''ఏమే పుల్లమ్మా... ఇ...ళ దుకాణం పెట్టలేదా ఏంటీ! ఇట్లా వచ్చావు?'' అడిగింది కనకసుందరి.

''అయ్ం... పెట్టామమ్మా మా ఆయన దుకాణంలోనే ఉన్నాడు. ఎల్లండి. శనోరం మొక్కుందంటే వచ్చాను. జల్దీ వచ్చేత్తాను'' అని ఆలయం ...పలికి వెళ్ళింది పుల్లమ్మ.

ఓ పది నిముషాలపాటు నడిచి పుల్లారావు దుకాణానికి చేరుకొన్నారు మిత్రురాళ్ళు.

మగవాళ్ళు, ఆడవాళ్ళు, ...న్నాచితకా కూలీజనం దాదాపు య..., అరవైమంది లైన్ కట్టి ఉన్నారు. ముందు ...గంలో పొయ్యి మీదున్న పొడవాటి పెనం మీద ...ెండు చోట్ల నూనె పూసి అట్లు పోశాడు పుల్లార...వు. రెండు, రెండు చొప్పున లైన్‌గా వస్తున్న ఒక్కొ...రికి ఇస్తున్నాడు. పేపర్ మీద అంత అరిటాకో, ...స్తరాకో వేసి అట్లుతోపాటు కాస్త కొబ్బరి పచ్చ... శెనగపిండి చట్నీ వేసి అందిస్తున్నాడు. వాళ్ళం... అక్కడున్న బండల మీద కూర్చొని ...ంటూ,



మధ్య మధ్యలో 'చట్నీ, చట్నీ!' అంటున్నారు. పుల్లారావు కొడుకు పన్నెండేళ్లవాడు గిన్నె తీసుకుని వెళ్ళి చిన్న గరిటెతో వేస్తున్నాడు.

'కొబ్బరి చట్నీ అయిపోనాదండీ! ఇక బొంబాయి చట్నీనే!'' అన్నాడు సడన్‌గా అనౌన్స్ చేస్తు పుల్లారావు. బొంబాయి చట్నీ అంటే శెనగపిండి చట్నీ అన్నమాట! ఆ మాట వినగానే కొందరు నిరాశగా వెనుతిరిగారు.

కొబ్బరి చట్నీ అయిపోయిందనే ప్రకటన వరాలమ్మకి, కనకసుందరికీ కూడా నిరాసక్తిని కలిగించింది. ఇద్దరూ ముఖముఖాలు చూసుకుంటూండగా ''ఆరేయ్... కొండా! అమ్మగోర్లొచ్చార్రా. ఆ వరండాలో రెండు కుర్చీలెయ్. ఎల్లండమ్మా, ఎల్లి కూకోండి. పంపిత్తాను ఏడేడివి..'' అన్నాడు పుల్లారావు అట్లకాడను తిరగేస్తూ.

''కొబ్బరి చట్నీ అయిపోయిందంటున్నావ్‌గా!'' అంది వరాలమ్మ ఏదో గొప్ప అవకాశాన్ని కోల్పోయానన్నం...

**అన్నంరాజు వేణుగోపాల శ్రీనివాసమూర్తి**

నిరాశగా.

''మీరెల్లి కూకోండమ్మ. రోజా వచ్చే తల్లులు, మీకు లేకుండానా '' అన్నాడు భరోసాగా. ప్రాణం లేచొచ్చినట్లైంది కనక సుందరికి. ఆనందంగా చూసింది వరాలమ్మ వంక!

ఇద్దరూ వరండాలో తమకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డ ఛైర్స్‌లో కూర్చున్నారు. కొండలు ఇద్దరికీ చెరో నాలుగు చొప్పున, గట్టి కొబ్బరి చట్నీతో రెండు ప్లేట్లు అందించాడు.

స్టీల్ ప్లేటు మీద ఆకు పచ్చని అరిటాకులో వేడి వేడిగా ఉన్న ఆ పుల్లట్లను, చట్నీతో నంజుకుని తింటూ ''ఓహ్..ఎంత రుచి ఎంత కమ్మటి అనుభూతి! స్వర్గానికి బెత్తెడు దూరంలో ఉన్నట్టుంది..!'' అని అనుకోని రోజుండదు వాళ్ళిద్దరికీ.

''ఓరే కొండా! కాస్త చట్నీ పట్రారా. ఇందాక, మరీ కొంచెం వేశావు..'' అంటూ కనక సుందరి కనుసన్నలలో తిరుగుతున్న వాణ్ణి కేసి పిలిచి.

''ఏందయ్యా... ఇందాక లేదన్నావ్ ఇప్పుడు ఆళ్లకైతే చట్నీ మళ్లా మళ్లా వేస్తున్నావ్!?'' నిలదీసాడో మనిషి పుల్లారావుని.

''ఆ తల్లులు రెగ్యులర్ కష్టమర్లయ్యా. నువ్వూ రోజూరా నీకు ఉంచుతా కూసింత'' అంటూ అతనికీ కాస్త కొబ్బరి చట్నీ వేసాడు పుల్లారావు.

పుల్లారావు ప్రత్యేకత అదే వాదన పెరగనీయడు. లౌక్యంతో నెట్టుకొస్తూంటాడు.

వరాలమ్మ, కనకసుందరి కబుర్లు చెప్పుకుంటూ పుల్లట్లు తినడం పూర్తి చేసేసరికి వచ్చింది పుల్లమ్మ..''దొంగ సచ్చినోడ.. దొంగ సచ్చినోడు'' అనుకుంటూ.

''ఏమయిందే..ఎవడ్నే తిట్టిపోస్తున్నావ్?'' అడిగింది వరాలమ్మ చెయ్యి కడుక్కుంటూ.

''ఆడేనమ్మా... ఆ తాగుబోతెదవ. పెబుత్తా సుబ్బత్తిరి కంపోడ్రు. కంటబడితే సాలు..కన్నుగొట్టి సంపుడు. 'పొద్దుపోయొత్తాను... ఏడేడివిత్తావంటే పుల్లమ్మా!' అంటాడు. ఏంటి సెప్పండి పెద్దమ్మగోరూ, ఆ మాటలకరదం!'' క్షణం ఆగింది రొప్పు తీర్చుకుంటూ పుల్లమ్మ.

''వేడి వేడి పుల్లట్లు కావాలనుంటాడే వాడు'' అంది వరాలమ్మ అమాయకంగా ఇంకా ఆ రుచినే తలుచుకుంటూ.

కనకసుందరి ముసిముసిగా నవ్వుకుంటూ ''అంత మాట అన్నాట్టే వాడు. నువ్వేమన్నావ్?'' ఆసక్తిగా అడిగింది.

''రారా..అట్లకాడ ఎర్రగా కాలేసుంచుతాను..అన్నాను.''

''భలేగా అన్నావ్. తర్వాతేమయిందేమిటీ?!'' కనకసుందరి క్యూరియాసిటీ ప్రదర్శించింది. వరాలమ్మ కూడా సేమ్ ఎక్స్‌ప్రెషన్ ఇచ్చింది.

''గా బాల్న వచ్చేసి చెయ్యట్టుకున్నాడమ్మగోరూ..దొంగ సచ్చినోడు...ఆ మ్మడ..పుల్లపిండి ఆడి మొహాన కొట్ట..బొంబాయి సెట్నీ ఆడి కళ్లల్లో కొట్ట..ఆడి కాళ్లిరిసి పొయ్యిలో పెట్ట..ఇనపట్లకాడతో వళ్లంతా వాతలెట్ట..'' అంటూ తిట్లు లంకించుకుంది పుల్లమ్మ.

''హో..హో..నడిరోడ్డు మీద నీ చెయ్యి పట్టుకున్నాట్టే ముదనష్టపు వెధవ. అప్రాచ్యపు వెధవ! హో..హో..ఎంత పాడైపోయిందమ్మా ఈ లోకం..ఎల్లా తయారవుతున్నారమ్మా ఈ మనుషులు!'' అంటూ గుండెలు బాదుకున్నంత పని చేసింది వరాలమ్మ.

కనకసుందరి కనకాంబరం కలర్ చీర అంచును సరి చేసుకుంటూ ''సరిగ్గా నా ముప్ఫయ్యవ యేట జరిగిందా సంఘటన! సాయంకాలం చల్లటివేళ కూరగాయల మార్కెట్‌కెళ్ళి వస్తున్నాను. వెనక నుంచి సైకిల్‌మీద ఎంత దూరం నుంచి నన్ను ఫాలో అయ్యాడో చూసుకోనే లేదు. ఎవడో పోకిరి వెధవ... నాలుగు రోడ్ల కూడలిలోనే వరాలూ! హవ్వ..ఏం చెప్పమంటావ్..సిగ్గుతో బిక్కచచ్చిపోయాననుకో..'' అని తరువాత చెప్పడానికి సిగ్గుపడుతూ తలవంచుకుని నేల చూపులు చూస్తోంది.

ఆ సిగ్గుని, ఆ అభినయాన్ని విచిత్రంగా, వింతగా చూస్తూ అంది వరాలమ్మ.

''నీ సిగ్గు చితకలెయ్యా! ఏం చేశాడేమిటి, ఇట్టాగే చెయ్యి పట్టుకున్నాడా?''

''చెప్పండమ్మగోరూ... సెయ్యట్టుకున్నాడా, సెంపమీద ముద్దెట్టుకున్నాడా!?'' ఆరాటంగా అడిగింది పుల్లమ్మ.

''ఆ రెండూ చెయ్యలేదే పుల్లమ్మా. నా భుజం చుట్టూ చెయ్యేసి 'సైకిలెక్కు-తానా డియర్. ఇంటి దగ్గర డ్రాప్ చేస్తా' అన్నాడు. వంగి కాలికున్న చెప్పు తీసేసరికి పారిపోయాడు పిరికి వెధవ!'' సిగ్గుపడుతూనే పూర్తిచేసింది కనకసుందరి.

''నేనే నీ స్థానంలో వుంటేనా..ఆనాడు వాణ్ని చొక్కా పట్టుకొని ఆ చెంపా, ఈ చెంపా వాయించేసేదాన్ని.'' గొప్పగా చెప్పింది వరాలమ్మ.

''నేనంత సాహసం చేయలేకపోయానే వరాలూ! అందం అసాధారణం. దానికి తగ్గ సౌకుమార్యం. తమలపాకులాంటి మనసు... ఆ చెప్పు తీయడానికే తల్లడిల్లిపోయిందనుకో నా హృదయం!'' మెళ్ళో కాసులపేరును సవరించుకుంటూ అంది కనకసుందరి.

''నీ రూప లావణ్య సౌకుమార్యాన్ని గురించి నాకు కొత్తగా చెప్పవలసిందేముంది లే కనకం! ఇంతకీ పుల్లమ్మా..నువ్వేం చేశావే వాణ్ణి?'' అడిగింది వరాలమ్మ.

''బొడ్లో దోపుకున్న కా

## హీరోయిన్స్ అందరూ నాకిష్టమే!

**యంగ్ అండ్ స్మార్ట్ హీరో ఉదయ్ కిరణ్‌తో సరదా సరదాగా ముచ్చటించగా...**

**మీ అభిమాన హీరో?**

**★ మెగాస్టార్ చిరూనే.**

**ఎందుకనో?**


**★ ఆయన స్టెప్స్, లుక్స్ అన్నీ మిక్స్ అయి మెగాస్టార్ అయ్యారు కదా! అందుకే.**

**మరి అభిమాన హీరోయిన్?**

**★ ప్రతీ హీరోయినూ నాకిష్టమే! (నవ్వుతూ...)**

**బాప్‌రే! అసాధ్యుడే ఉదయ్ కిరణ్.**

-ప్రియ



పొట్లాం తీసి, అది కల్లల్లో కొట్టమ్మా. కనకసుందరమ్మగారులా అందగత్తెని గా..బయటకెళ్లినప్పుడు ఇట్టాటిబ్బందులొస్తాయని మావ ఈ ఉపాయం సెప్పాడు'' అంది పుల్లమ్మ.

''మంచి ఉపాయమే చెప్పావ్. ఏమో అనుకున్నా..పుల్లారావు ఘటికుడే పుల్లమ్మా!'' అందంలో తనతో పోల్చుకునేసరికి లోలోపల మురిసిపోతూ అంది కనకసుందరి.

''చిన్నప్పుడు నాన్న వెంటా, పెళ్ళైన తరువాత ఆయన వెంటా వెళ్ళేదాన్ని ఎక్కడికన్నా వెళ్ళాలంటే. కంటి పాపలా చూసుకునే వారిద్దరూ. ఒక్కసాన్నీ బయటికి వెళ్ళే అవసరం కలగనిచ్చేవారు కాదు. కనుక మీకు కలిగినలాంటి అనుభవాలు ఇబ్బందులూ నాకేమీ కలగలేదు.'' 'పాడు' అనే పదాన్ని నొక్కి పలుకుతూ మరీ అంది వరాలమ్మ.

ఇంతలో వినడానికి బాగా అలవాటు పడ్డ కూతలు. ధ్వనులు విన్పించి పక్కకి తిరిగి చూసింది.

''కూ..చిక్...చిక్..చిక్..కూ..చిక్..చిక్..''

పాప, చిట్టి, రోజా, బబ్లూ, అలివేలు, బుజ్జి- అరడజను మంది పిల్లలూ ఒకరి వెనుక ఒకరు పట్టుకొని, నోటి దగ్గర చేయి పెట్టుకుని ధ్వని చేస్తూ రైలు బండిలా వస్తున్నారు పుల్లారావు ప్రాంగణంలోకి. వరాలమ్మకి పై ప్రాణాలు పైనే పోయినట్టనిపించింది.

''హా..హా..వీళ్ళకెట్టా తెలిసిందో... నేనిక్కడ ఉన్నట్టు. అంతా ఒక్కసారె ఊడిపడ్డారు!'' కళ్ళింత చేసుకుని చకితురాలై చూస్తూండిపోయింది. పిల్లలంతా వచ్చి వరుసగా అక్కడున్న బండరాపైన కూర్చుని బామ్మవంక సీరియస్‌గా చూడసాగారు. ''మీరంతా ఇక్కడికెట్టా వచ్చార్రా. ఎవరు తీసుకొచ్చారు?!'' వాళ్ళ దగ్గరికి వచ్చి అడిగింది వరాలమ్మ విస్తుబోతూ.

అప్పుడే అడుగుపెట్టింది చెంచమ్మ.

''మీ ఇంటికెడితే నువ్వు లేవు. కనకసుందరితో గుడికెళ్ళావంటే, సర్లే గుళ్ళో కలుస్తానని బయల్దేరాను. మీ కోడలు సంతానం తనతోనాన్నంతా నా మీదకి ఉసిగొల్పింది 'వెళ్ళండి... బామ్మ దగ్గరికి తీసుకెళ్తుందీ అమ్మమ్మ' అంటూ! బిలబిలా వెంటపడ్డారు. తప్పేంది కాదు తీసుకొరాక! గుడికెళ్తూన్నా ఈ పక్కింట్లో నీలాంబర స్నేహితురాలుంటే చూసిపోదామని వచ్చాను. పిల్లలు నిన్ను చూసి ఇక్కడికొచ్చారు'' పక్క తిప్పుకోకుండా చెప్పింది చెంచమ్మ.

పుల్లారావు సంబరంగా పిల్లల దరికి తలో రెండు పుల్లట్లు వేసిన్నాడు. ''బామ్మతోపాటు రోజా మనమంతా ఇక్కడికొచ్చి పుల్లట్లు తిందామా పాపక్కా!'' అలివేలు అడుగుతోంది తింటూ.

''రండమ్మా రోజా రండి. భలే బావున్నాయి కదూ'' అంటున్న పుల్లారావు వంక అభిమానంగా చూసి ''ఇక ఛాల్లేరా పుల్లారావూ... పొద్దుపోతోంది! నువ్వేస్తూంటే వాళ్ళట్టా తింటూనే వుంటారు. మమ్మల్నిక వెళ్ళనీ.'' అంది వరాలమ్మ.

''మీరు మెల్లిగా రండమ్మా. నేనలా వెళ్ళి నా స్నేహితురాలింట్లో కాసేపుండి వస్తా.'' అని వెళ్ళిన చెంచమ్మ, నేరుగా వరాలమ్మ ఇంటికి వెళ్ళి కాసేపు సంతానలక్ష్మి చెవికొరికి ఇంటికెళ్ళిపోయింది తృప్తిగా.

వరాలమ్మ, కనకసుందరి రోజా గుడికెళుతున్నామని చెప్పి దాదాపు మూడు గంటల సేపు బయట కాలక్షేపం చేస్తున్నారని సంతానలక్ష్మి ద్వారా విని, వాళ్ళెక్కడికి వెడుతున్నారో, ఏం చేస్తున్నారో కనిపెట్టి, నీకు చెప్తానని ఆమెకి వాగ్దానం చేసి, బయల్దేరింది చెంచమ్మ. పిల్లలు కూడా వెంటపడి రావడంతో ఆమె తల పెట్టిన కార్యం సుసాధ్యమైంది!

ఆ రాత్రి పది గంటల వేళ ఊరు నుంచి వచ్చిన కొడుకుతో కోడలు సంతానలక్ష్మి ''అరగని చావదు... చారు, మజ్జిగ చాలు అంటూంటే నిజమే కాబోలనుకున్నాను. డాక్టర్‌కి కూడా చూపించి అరగుదలకి మంచి మందేమన్నా ఇప్పించాలని కూడా అనుకున్నానండీ! తీరా చూడబోతే ఇవ్వాళ తెలిసింది. ఆ పుల్లారావు కొట్లో కూర్చుని పుల్లట్లు తింటున్నారట రోజా సాయంత్రం! అయినా ఈ వయసులో మీ అమ్మకిదేం బుద్ధండీ! ఇంత అనాచారపు పనులు మా ఇంటా, వంటాలేవు'' అని చెప్తూంటే-

''పోన్లేద్దూ... ఆవిడకేదో అలా తినాలనిపించింది రుచిగా! ఇందులో తప్పేముంది. తింటే తిననీ'' అన్నాడు భార్య వంటంటే బొత్తిగా గిట్టని కుటుంబరావు. అదీగాక, ఆఫీసుకు వెళ్ళేటప్పుడు అప్పుడప్పుడూ అతను కూడా వెళ్ళి పుల్లారావు పుల్లట్లు రుచి చూస్తున్నవాడే! కొడుకు మొదటిసారిగా తనని సమర్ధిస్తూ, కోడలి ఎదుట ఆమాత్రం మాట్లాడినందుకు సంబరంగా ''ఆహా ఏమి రుచి... అనరా మైమరచి... పుల్లారావు పుల్లట్టే ఆహా తిన మహారుచి'' అంటూ పాడుకుంటూ తన గదిలోకి వెళ్ళింది వరాలమ్మ!

*

## దశ తిరిగింది

**ఛాందినీ కా బార్ సక్సెస్ తర్వాత టాబూ యమా బిజీ అయిపోయిందిట. మా తుజే సలామ్, జిందగీ ఖూబ్‌సూరత్ హై- ఈ రెండు సినిమాలు కూడా తనకి బోల్డంత పేరు తెస్తాయంటుంది టాబూ. బాలీవుడ్ నిర్మాతలు అనేకమంది ఎంత రెమ్యునరేషన్ కావాలన్నా ఇస్తామని టాబూ ఇంటి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారుట. 2002 చివరి దాకా కాల్షీట్స్ ఖాళీ లేవని 'సారీ' అని చెప్పేస్తోందిట టాబూ.**

-శ్వేత

